

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ మాగుంట



**నెల్లూరు,సెప్టెంబరు27 ప్రభాతవార్త-విద్య** గృహ,పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటి చైర్మన్‌గా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎంపికైయ్యారు.ఈ మేరకు లోక్‌సభ స్వీకర్ నియామక పత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిమాట్లాడుతు తనను ఈ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేసేందుకు శిఫార్సుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంలో తనకు తోడ్పాటు అందించిన సహచర పార్లమెంట్ సభ్యులకు, ప్రకాశం,నెల్లూరు జిల్లాల మంత్రులకు, శాసనసభ సభ్యులకు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు , తెలుగుదేశం ఆపార్టీ అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాని న్ సద్వినియోగం చేసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

## పార్లమెంట్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అరుదైన ఘనత దక్కించుకున్నారు. ప్రతిష్టాత్మకమైన పార్లమెంట్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఆయన నియమితులయ్యారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమిస్తూ ఈ మేరకు గురువారం బులెటిన్ విడుదల అయింది. పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభ నుంచి సభ్యులను ఇందుకు ఎంపిక చేశారు. అందులో భాగంగా టిడిపి తరపున ఎంపిగా ఘన విజయం సాధించి నెల్లూరు లోక్ సభకు ప్రాతినిథ్యం వహిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా ఎంపి భత్రుహరి మహతబ్ వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో రాజ్యసభ నుంచి 10 మంది, లోక్ సభ నుంచి 21 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## శ్రీనగర్ లో జరిగిన ఘన వ్యర్థాల ట్రైనింగ్ పాల్గొన్న నెల్లూరు నగరమేయర్



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** కేంద్ర పాలిట ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్లోని హెటల్ గ్రాండ్ మిర్ ఇంటర్నేషల్ నటరాజ్ నందు జరిగిన ట్రైనింగ్ లో శుక్రవారం పాల్గొన్న మేయర్ స్రవంతి మాట్లాడుతూ పలు విషయాల పై చర్చిస్తూ ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛభారత్ మిషన్,వ్యూహాత్మకంగా ఏ విధంగా ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని అనే అంశాల గురించి తెలియజేశారు.గాంధీ జయంతి సందర్భంగా 2014 అక్టోబర్ 2 తేదీన స్వచ్ఛ భారత్ మిషన్ ని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆపరంభించింది,ఈ కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటిదాకా ఎన్నో విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టారు రాబోయే గాంధీ జయంతి నాడు ఇంకా ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి మన భారతదేశాన్ని ఇంకా స్వచ్ఛత వైపు తీసుకెళ్లాలని భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మరియు ఘన వ్యార్థాల నిర్వహణను వ్యూహాత్మకమైన ప్రాజెక్ట్లను ఏర్పాటు చేసిన ఘన వ్యర్థాలను సాధ్యమైనంత వరకు తగ్గించి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడంలో మున్సిపల్ కార్పొరేషన్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని ఇంత క్రియాశీలమైన కార్యక్రమంలో పాల్గొనడం వలన ఘన వ్యర్థాల నిర్వహణ గురించి ఎన్నో విషయాలు తెలుసుకునేందుకు దోహద పడిందని మేయర్ తెలియజేశారు.

## నూతన జడ్పి సిఈవోగా ఖాదర్ బాషా బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా, ప్రజా పరిషత్ నూతన సిఈవోగా ఖాధర్ భాషా బాధ్యతలు స్వీకరించారు. జడ్పి కార్యాలయంలోని శ్రీ చాంబర్‌లో ఖాదర్ భాషా బాధ్యతలు శుక్రవారం తీసుకున్నారు. ప్రభుత్వ బదిలీల ప్రక్రియలో ఆత్మకూరు ఏపీడిగా పనిచేస్తూ నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సిఈవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ సిఈఓగా మోహనరావు కూడా నేడు, బాధ్యతలు స్వీకరించారు.

## మాలకొండ అధికారిగా సాగరబాబు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 27, ప్రభాతవార్త** మాలకొండ దేవాలయ డిప్యూటీ కమీషనర్‌గా కె.వి సాగర్‌బాబు శుకృవారం విదుల్లో చేరారు.పెంచలకోనలోని శ్రీలక్ష్మీనరసింహాదేవాలయంలో డీసీ పనిచేస్తున్న ఈయనను ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్ పర్‌లో బాగంగా మాలకొండకు బదిలీ చేశారు.దీంతో ఆయన మాలకొండలో రిపోర్టు చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న కె.బి శ్రీనివాసరావుకు ఐదేళ్ల సర్వీసు పూర్తివడంతో జనరల్ ట్రాన స్ పర్స్‌లో బాగంగా గుంటూరు జోన్ డీసీగా బదిలీ చేశారు.ఈయన రాకను పలువురు స్వాగతించారు.అయినా అభివృద్ధి అడి మ్రినిస్ట్రేషన్‌లో విషయంలో పలు సవాళ్లు ఆయన ముందుండడం గమనార్హం.

## ఎనెల్‌లో తక్కువ ఖర్చుతోనే వైద్యం




**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం** పెద్ద పెద్ద ఆసుపత్రులతో పోల్చుకుంటే ఎనల్ హాస్పిటల్లో అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని మాగుంట లేఅవుట్ అన్నమయ్య సర్కిల్ దగ్గరలో ఉన్న ఎనెల్ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిధులుగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యానికి మరియు డాక్టర్స్‌కు , స్టాఫ్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పోల్చుకుంటే ఎనెల్ హాస్పిటల్‌లో ఫీజులు తక్కువగాఉంటాయని తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం ఇస్తున్నారని హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. అలాగే అత్యవసర సేవలు, క్రిటికల్ కేర్ సేవలు 24/7 అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. అలాగే కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ కొద్ది కాలంలోనే ఎనెల్ హాస్పిటల్ వైద్య సేవలు అందించడంలో మంచి పేరు సంపాదించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఎనెల్ హాస్పిటల్ చైర్మన్ కుంకాల నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వార్షికోత్సవ సందర్భంగా హాస్పిటల్‌లో అవుట్ పెషెంట్లుకు ఓపీ ఉచితంగా మరియు ఇన్వెస్టిగేషన్స్‌లో 50శాతం రాయితీ ఇవ్వడం జరిగిందని, అలాగే హౌస్ కీపింగ్ మరియు నర్సింగ్, డాక్టర్స్ మరియు ఇతర సిబ్బంది అంకితభావంతో పని చేయడం వలనే మరో 50 పడకలతో హాస్పిటల్‌ను ప్రారంభించడంతో పాటు ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. హాస్పిటల్ స్థాపించడం లో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అందించిన సహాయ సహకారాలు ఎనలేనవని అన్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ కిలారి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో ఎనెల్ హాస్పిటల్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. తన ప్రయాణంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వేడుకల్లో భాగంగా సాంస్కృతి కార్యక్మాలు మరియు ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిమ్మి సురేంద్ర, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రణీత్, ఆడిటర్ చంద్రమౌళి, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన మాలేపాటి



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డిని వారి నివాసంలో శుక్రవారం టిడిపి జిల్లా ఉపా ధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి మాజి ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయు డు మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మంత్రి ఆనంతో మాలేపాటి సుదీర్ఘంగా చర్చించారు.

## నిబంధనలు పాటిస్తేనే ఆలయ ప్రవేశం



**నెల్లూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త-వైద్యం** తిరుమల వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ నిబంధనలు పాటించే వారికే ఆలయ ప్రవేశం ఉంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న రామ నారాయణ రెడ్డి క్యాంపు కార్యాయంలో మంత్రి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ తిరుమల ఆగమ శాస్త్రాలు, టీటీడీ నిబంధనలు తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని ఖరాఖండిగా చెప్పారు. అన్యమతస్థులు ఎవరైనా వెంకటేశ్వరస్వామి పై విశ్వాసం ఉందని, మత విశ్వాసాలను గౌరవిస్తున్నట్లు డిక్లరేషన్ ఇచ్చి మాత్రమే ఆలయంలోకి ప్రవేశించాలని ఆదేశించారు. గత ఐదేళ్లలో టీటీడీని వైకాపా నాయకులు భ్రష్టు పట్టించారని అన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి టీటీడీ ప్రతిష్ఠ అపవిత్రం చేశారని అన్నారు. గతంలో డిక్లరేషన్ విధానం పాటించలేదని, ఇప్పుడు ఎందుకని చెప్పడానికి వైకాపా నాయకులకు, గతంలో పనిచేసిన టీటీడీ బోర్డు చైర్మన్‌కు సిగ్గుండాలన్నారు. మీలా కాకుండా టీటీడీ ఆగమ శాస్త్రాలను, హిందూ ధర్మాన్ని గౌరవిస్తూ తమ ప్రభుత్వం ఖచ్చితంగా చట్ట ప్రకారం నిబంధనలు అమలు చేస్తుందని ఆనం అన్నాడు. గతంలో వెంకటేశ్వర స్వామిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చి స్వామిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ కంటే వైకాపా నాయకులు గొప్పవారా.. లేక ఏమైనా అతీతులా అని ఆయన ప్రశ్నించాడు. విధేశీయులు సైతం డిక్లరేషన్ నిబంధనలు పాటిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే తిరుమలలో జరిగిన లడ్డూ అపవిత్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిట్ విచారణకు ఆదేశించారు. ఏడుగురు ఉన్నతాధికారులతో విచారణ కొనసాగుతుంది. మహాశాంతి హోమాలు, ఆలయాల శుద్ధి, సంప్రోక్షణతో ఆలయానికి పవిత్రత చేకూర్చాం. స్వచ్ఛమైన నెయ్యి, ఆహార పదార్థాలతో లడ్డూ చర్యలు చేపట్టాం. తిరుమల పవిత్రత కాపాడటం, ఆగమ శాస్త్రాలు, సనాతన హైందవ ధర్మాలను పాటించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

## నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకుంటా



**ముత్తుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నన్ను గెలిపించిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు ఋణపడి ఉంటానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలంలోని మామిడి పుడి పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఆనంగానీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గానీ ఎన్ని పోరాటాలు చేసినా నా పై ఎలాంటి తప్పుడు కేసులు బనాయించలేదని ఈ కాకాణి నా పై 18 కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. నిద్ర లేచినప్పటి నుంచి సోషియల్ మీడియాలో కాకాణి గోవర్ధన్ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి 1000 కోట్లు సంపాదించాడని దుష్పచారం చేసారన్నారు. ఆస్తులు అమ్ముకున్నామే కానీ ప్రజా ధనాన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదన్నారు. కాకాణి హయాంలో కంటైనర్ టర్మినల్ మూత వేయించడం వల్ల 10 వేల మంది ఉద్యోగస్తులు వీధిన పడ్డారన్నారు. రైతులకు నష్టం వాటిల్లిందంటే రైతు కూలీలు కూడా నష్టపోతారని రైతుల సమస్యలను పట్టించుకుని ఆ సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో కృష్ణపట్నం రిలయన్స్ భూములకు ఎకరాకు 6 లక్షల రూపాయిలు ఇస్తామని చెబితే నేను ప్రతి పక్షంలో ఉండి రెండు బస్సులో రైతులను తీసుకెళ్ళి రాజశేఖర్ రెడ్డికి ఆర్‌బిఐ గైడ్‌లెన్స్ వివరించి ఎకరాకు ఒక్కొక్క రైతుకి 7 లక్షల 70 వేల రూపాయిలు ఇప్పించామన్నారు. దీన్ని జీర్ణించుకోలేకే ముందు రోజు ఎమ్మెల్యేగా ఉన్న

## ఉపాధి హామి పనులను పక్కాగా జరిపించండి

## మామిడిపూడిలో సోమిరెడ్డికి బ్రహ్మరథం

ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతులను తీసుకొస్తున్నాడు అతనికి రైతులకు ఎటువంటి పరిహారం పెంచవద్దు అని చెప్పిన ఘనుడు ఆదాల ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. అలాగే రోశయ్య ప్రభుత్వంలో కూడా ఏడు వేల కోట్లు స్కామ్‌ను పోలవరం ప్రాజెక్టులో జరగకుండా అడ్డుకట్టవేసామన్నారు. నియోజకవర్గంలో ఎన్ఆర్‌జిఎస్ పనులలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రతి పేదవాడికి పని కల్పించేవిధంగా చొరవ చూపాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ కూడా రద్దు చేయడం వల్ల ప్రజల నుండి విశేష స్పందన లభిందన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు మెగా డిఎస్సితో 16437 పోస్టులు భర్తీ చేయడం పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5 రూపాయిలతో ఆకలి తీర్చేందుకు 175 అన్నా క్యాంటీన్లను పున:ప్రారంభించడం, విజయవాడ వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడి వరదబాధితులకు అండగా నిలిచారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి అయితే ఆయన వస్తే చుట్టు పక్కల షాపులు మూసివేయడం, చెట్లు నరికి వేయడం, 2500 పోలీసులు బందోబస్తుతో రావడం జరుగుతుందన్నారు. అశోకుడు రోడ్డు పక్కన చెట్లు నాటితే ఈ జగన్ రెడ్డి వాటిని నరికేస్తాడని ఎద్దేవ చేశారు. ఏమైనా ఉంటే సమస్యలపై విమర్శలు చేయాలే తప్పా వ్యక్తిగత విమర్శలు కాకాణి గోవర్ధన్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. గ్రామస్తులు 100 రోజులు పాలన సందర్భంగా 100 గుమ్మడి కాయలను దిష్టి తీసి అలాగే రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 100 టెంకాయలు గ్రామస్తులు ఆయన ఆయురారోగ్యంగా, ఇంకా ఉన్నత పదవులు ఆశించాలని భగవంతునికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి మునుకూరు రవి కుమార్, ఈదురు రామ్మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సరస్వతి, సుబ్బారావు, చిల్లకూరు గోపాల్ రెడ్డి, కాకి బాబు, వేలపాలెం సతీష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి విద్యా సంస్థలు జిల్లాలో ఉండడం గర్వకారణం

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్





**వెంకటాచలం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** జాతీయ స్థాయి విద్యా సంస్థలు మన జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు.మండల పరిదిలో కంటేపల్లి పంచాయతీ వద్ద ఉన్న ఇండియన్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టూరిజం,అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్ విద్యా సంస్థలో ప్రపంచ పర్యాటక దినోత్సవాల కార్యక్రములో కలెక్టర్ ఆనంద్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. అనంతరం జరిగన సభలో కలెక్టర్ మాట్లడుతూ దేశ వ్యాప్తంగా పర్యాటక రంగంలో విద్యార్దులకు మెండుగా ఉద్యోగ ఉపాది అవకాశాలు ఉన్నాయన్నారు.రాష్ట్రాలు దేశాల మధ్య సత్సంబందాలు మెరుగుపడటంతో పర్యాటక రంగానిది ప్రదాన భూమిక పోస్తుందన్నారు.మన జిల్లాలో ఉండే చారిత్రాత్మక పర్యాటక ప్రదేశాలు విద్యార్దులందరూ సందర్శించాలని విద్యార్దులకు కలెక్టర్ సూచించారు.ఇక్కడ విద్యా పూర్తి చేసిన విద్యార్దులు స్నెహితులకు బంధువులకు టూరిజం,ట్రావెల్ మేనేజ్మెంట్ కోర్సు గురించి తెలియజేయలన్నారు. జాతీయ స్థాయి విద్యా సంస్థలో విద్యా పూర్తి చేసిన విద్యార్దులకు ఎక్కువ ఉపాది అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్దులు కష్టపడి విద్యను పూర్తి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కలెక్టర్‌ను సన్మా నించి మెమొంటో అందజేశారు. నోడల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్.డా, శరవ ణ్, డా,అబిలాఫ్ అసిస్టెంట్ ప్రోఫెసర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం,మన సంస్కృతిని వారసత్వంగా కాపాడుకోవాలి




**నెల్లూరు,సెప్టెంబరు27 ప్రభాతవార్త - విద్య** పర్యావరణాన్ని, మన సంస్కృతిని వారసత్వంగా కాపాడుకుని భావితరాలను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని డికే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యాటక దినత్సోవాన్ని పురస్కరించుకుని జిల్లాపర్యాటక అభివృద్ధి సంస్థ, రాష్ట్ర పురావసేఉత శాఖల సహకారంతో శుక్రవారం డికే కళాశాల విద్యార్థులు భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబిచే పురాతన కట్టడాలు, దేవాలయాలను సందర్శించారు. అలాగే కళాశాలనుండి ర్యాలీగా బయలుదేరి పాత ఎప్పీ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భావితరాలకు పర్యావరణాన్ని ,సాంస్కృతి, సాంప్రదాయాలను అందించాలన్నారు. అనంతరం అక్కడనుండి విద్యార్థులు ర్యాలీగా ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి చేరుకోగా పురావస్తుశాఖ అధికారి గంగాధర్ ఆలయ చరిత్రను వివరించారు. అలాగే జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యతను పర్యాటక శాఖ అధికారి శ్రీనివాసరావు వివరించారు. అనంతరం కళాశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ ప్రిన్సిపాల్ కొండయ్య, ఎన్ఎస్ఎస్ అదికారిణి కరుణకుమారి , ప్రసన్న, భారతి, లెక్చరర్లు శ్రీదేవి, పూర్ణచంద్ర కుమారి, శాంతి స్వరూప, చంద్రకళ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హిందువా, క్రిస్టియనా



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్ కుటుంబం 1929 లోనే క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిందని స్వయానా రాజశేఖర్‌రెడ్డి తాత అయిన వైఎస్ వెంకటరెడ్డి ఆయన మనువరాలు, వైఎస్ విమలమ్మ తన బయోగ్రఫీలో రాసి ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ వెంకటరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి జేజి తాత అవుతాడని అన్నాడు. ఈ వెంకట్‌రెడ్డి అప్పట్లో ఒక ఫ్యాక్షనిస్టు 1925లో క్రిస్టియానిటీ పుచ్చుకున్నాడని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తల్లి జయమ్మ కూడా క్రిస్టియన్ అని విమలమ్మ పుస్తకంలో రాసుందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు క్రిస్టియన్ నమ్ముకుని ఉందన్నారు. వైఎస్ భారతి, జగన్‌తో సహా వారి ఇంటిల్లిపాది క్రిస్టియన్లేనని ఆయన వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో వాళ్ల అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక చర్చిని నిర్మించాడని తెలిపాడు. జగన్‌మోహన్‌రెడ్డి పెళ్లి కూడా క్రిస్టియన్ పద్దతుల్లో చేసుకున్నాడని వెంకటరమణరెడ్డి జగన్ పెళ్లి పత్రిక అని మీడియా ముందు ఉంచాడు. అయితే భారతి తండ్రి చనిపోయినప్పుడు ఆయన దహన సంస్కారా లను క్రిస్టియన్ పద్దతిలోనే చేశారని, చేశారు కదా అని సూటిగా ప్రశ్నించారు. నీపై సీబీఐ ఎంక్వైరీ వేసినప్పుడు ఆఫిడవిట్‌లో నువ్వు క్రిస్టియన్ అని రాశావా లేదా అంటూజగన్‌మోహన్‌రెడ్డిని ఆనం ప్రశ్నించాడు. ఆ ఆధారాలను మీడియాకు చూపించాడు, జగన్ అటు ఇటు కాని వ్యక్తని అందుకు నిదర్శనం ఆయన ప్రవర్తనేనన్నాడు. జగన్ కుటుంబంలో ఎవరు చనిపోయిన క్రిస్టియన్ పద్దతి ప్రకారం అంతిమయాత్ర చేస్తున్నాడని, ఇకనైనా జగన్ ఒక మతాన్ని నమ్ముకోవాలని కావాలనే జగన్ హిందువులు తన వాళ్ళంటూ క్రిస్టియన్ వాళ్లంటూ

**ఎవరిని మోసం చేస్తున్నావ్**
**హిందువైతే స్వామివారికి తలనీలాలు సమర్పించు**
**నువ్వుహిందువువి, నీ కుటుంబమంతా క్రిస్టియన్‌లా..?**
**ఎవరి కోస ఈ నాటకాలు**
**వందేళ్ళ క్రితమే క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన వైఎస్ జగన్ కుటుంబం**
**వైఎస్ విమలమ్మ బయోగ్రఫీలో వెల్లడి**
**సోనియా, ఫరూక్ అబ్దుల్లా, కలాంలు సంతకాలు చేశారు**

ఇద్దరిని మోసం చేస్తున్నాడని విమర్శించాడు. జగన్ తొలిసారిగా పాదయాత్ర చేస్తున్నప్పుడు తిరుమలకు వచ్చాడని ఆ తర్వాత ఆయన భార్య భర్తలతో కానీ ఆయన బిడ్డలకు అన్న ప్రాసన చేసే నాడైనా కూడా వచ్చి అన్న ప్రాసన చేసిన దాఖలాలు లేవని వెంకటరమణారెడ్డి గుర్తు చేశారు. క్రిస్టియన్ సోదరులారా మతం పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి భారతీయులు మిమ్మల్ని మోసం చేస్తున్నారు అనే విషయాన్ని ఇకనైనా మీరు నిజమైన క్రైస్తవుడిని నమ్మండని ఆనం అన్నాడు. ఈ రోజు జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకి రావడం దేవదేవునితో ఆటలాడటమేనని క్రిస్టియన్‌గా ఉంటూ హిందువులను కూడా మోసం చేస్తున్నా దనిహిందూ బంధువులారా మీరు కూడా ఇలాంటి మతాలతో మోసం దొంగల మాటలను నమ్మవద్దన్నాడు. తిరుమల ఎవరు వచ్చినా దర్శనానికి వెళ్లేటప్పుడు అక్కడ ఒక డిక్లరేషన్ ఫారం ఉంటుందని, ఆ డిక్లరేషన్ ఫారంలో మీరు హిందువులు కాకపోయినా సనాతన సంప్రదాయాలను తాము నమ్ముతున్నామంటూ ఆ ఫాంలో సంతకం చేయాలని మేధావులైనా సోనియా గాంధీ, ఫరూక్ అబ్దుల్లా అబ్దుల్ కలాం మహమ్మద్ జానీలు కూడా ఆఫిడవిట్‌లో సంతకాలు చేశారని, మరి నువ్వు ఎందుకు సంతకం చేయవు అంటూ నువ్వేమన్నా పెద్దతోపా అంటూ తీవ్ర స్థాయిలో జగన్‌మోహన్‌రెడ్డిపై వెంకటరమణారెడ్డి ధ్వజమెత్తాడు. పింక్ డైమండ్ కేస్‌ని ఎందుకు విత్ డ్రా చేశావ్ అంటూ వైవి సుబ్బారెడ్డిని ప్రశ్నించాడు. ఆ కేసుపై సుబ్బారెడ్డికి మొటిక్కాయలు వేయడంతో అది కొనసాగుతోంది అన్నాడు. జగన్‌మోహన్‌రెడ్డి భార్య కూతురుతో సహా తిరుమలకు వచ్చి ఆ దేవదేవునికి తనని సమర్పించుకుని అనంతరం డిక్లరేషన్ ఫామ్‌లో నేను హిందువునని సంతకం చేయాలని అనంతరం హిందువుగానే కొనసాగాలని లేని పక్షంలో హిందువులని, క్రిస్టియన్లను మోసం చేస్తామంటే తాము ఒప్పుకోనని తీవ్ర స్థాయిలో జగన్‌మోహన్‌రెడ్డిని వెంకటరమణారెడ్డి హెచ్చరించాడు.

# అండర్ 19కి ఎంపికైన కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు



**కావలిరూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** జిల్లా స్థాయి అండర్ 19 విభాగంలో వాలిబాల్, కబడ్డి, టేబుల్ టెన్నిస్ పోటీలకు కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలలో వాలిబాల్ విభాగంలో కె.దుర్గారావు, టేబుల్ టెన్నిస్ విభాగంలో పి.సాయితేజరెడ్డి, కబడ్డి విభాగంలో ఎ.శ్రావణి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యస్.వెంకయ్య, డైరక్టర్లు ఎం.కొండయ్య, పివియస్ ప్రసాద్, కళాశాల గౌరవ సలహాదారు నందనవనం మధుసూధనరావు, కళాశాల ఫిజికల్ డైరక్టర్, కె.వెంకటేశ్వర్లు ఎంపికైన విద్యార్థులను అభినందించడం జరిగింది.

## సచివాలయాలను పరిశీలించిన ఎంపిడిఒ



**సీతారామపురం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి ,అయ్యావారి పల్లి,సచివాలయాలను ఇన్‌చార్జి ఎంపిడిఒ భార్గవి తనీఖీ చేశారు.విధులలో అలసత్వం వహించిన 9 మంది సచివాలయ ఉద్యోగులకు మెమోలు జారీచేశారు. సచివాలయ ఉద్యోగులు ఉదయం నుండి సాయింత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు తెలిపారు. అనంతరం రిజి ష్టర్లు పరిశీలించారు. చెత్త సంపద తయారి కేంద్రాన్ని పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నైతికతయే నిజమైన స్వేచ్ఛ పై అవగాహన సదస్సు



**కావలి రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కావలి మునునూరు మదరన నందు శుక్రవారం నమాజు అనంతరం 'నైతికతయే నిజమైన స్వేచ్ఛ' స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు అనే అంశంపై జమాతె ఇస్లామి హింద్ కావలి పట్టణ మహిళ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమ కన్వీనర్ బుష్ర మాట్లాడారు. స్త్రీలకు నైతికతతోనే మనిషి అభివృద్ధి సాధించగలరని తమ పిల్లలకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ కూడా నేర్పాలని తెలియచేశారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు, కార్యకర్తలు నూర్జహాన్, ఫాతిమ, హుమేర తదితర సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి బృందావనం వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసిఉన్న శ్రీ వెంకటేశ్వ రస్వామివార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్స వాలు ఎంతో వైభవంగా నిర్వహి స్తున్నట్లు బృందావనం హౌసింగ్ కాలని వ్యవస్థాపక అద్యక్షులు శ్రీరామ్ మాల్యాద్రి తెలిపారు. శుక్రవారం బృందావనం హౌసింగ్ కాలనిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియ సమావేశంలో స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్స వాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారికి నవరాత్రోత్స వాలు జరిగే విధంగా ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 3వ తేదీనుండి 13వ తేది వరకు స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్స వాలు జరుగుతాయని తెలిపారు.

**నవరాత్రి బ్రహ్మోత్స వాల వేడుకలివే...**కావలి బృందావనం హౌసింగ్ కాలనిలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్స వాల వేడుకలను వివరించారు. అక్టోబర్ 3వ తేది అంకురార్పణ, 4వ తేది ధ్వజారోహణం, రాత్రికి పెద్దశేషవాహనోత్స వం, 5వ తేది చిన్నశేషవాహనోత్స వం, స్నపన తిరుమంజనం, రాత్రికి హంసవాహనోత్స వాలు జరుగుతాయన్నారు. 6వ తేది సింహవాహనోత్స వం, స్నపనతిరుమంజనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహన ఉత్స వం, 7వ తేది కల్పవృక్ష వాహనోత్స వం, రాత్రికి సర్వభూపాల వాహనోత్స వం జరుగుతుందన్నారు. 8వ తేది మోహని పల్లకోత్స వం, సాయంత్రం లక్ష్మీకాసుల మాల ఉత్స వం, రాత్రికి గరుడ వాహన ఉత్స వం, 9వ తేది హనుమంత వాహనోత్స వం, సాయంత్రం వసంతోత్స వం, పుష్పపల్లకి ఉత్స వం, రాత్రికి గజవాహన ఉత్స వాలు జరుగుతా యన్నారు. 10వ తేది సూర్యప్రభ వాహనోత్స వం, రాత్రికి చంద్రప్రభ వాహన ఉత్స వం, 11వ తేది రథోత్స వం, రాత్రికి అశ్వవాహన ఉత్స వం, 12వ తేది చూర్ణోత్స వం, స్నపనతిరుమంజనం (పుష్కరిణి వద్ద) చక్రస్నానం, సాయంత్రం పల్లకి ఉత్స వం, తిరిచ్చి ఉత్స వం, ద్వజారోహణం, పూర్ణాహుతి జరుగుతాయన్నారు. 13వ తేది ఆదివారం స్నపనతిరుమంజనం ఉంటుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు స్వామివారికి పుష్పారాధన, శ్రీ పుష్పయాగమును దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. ఈ సమావేశంలో శ్రీ పరాంకుశం చినవెంకట రఘుప్రసాద్, ప్రముఖ హోమియో వైద్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,వాస్తు సిద్ధాంతి, రెడ్డి సంక్షేమ సంఘం అద్యక్షులు డాక్టర్ వింత కృష్ణారెడ్డి, కాలని ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటేశ్వర్లు (జి.వి), ఉపాద్యక్షులు రాజారమణయ్య, కాలనివాసులు బచ్చు వీరస్వామి, బచ్చు ఏడుకొండలు, నేరెళ్ల శివ, ఒరుగంటి రామకృష్ణ, కావలి మండల విశ్వబ్రాహ్మణ సేవాసంఘం అద్యక్షులు పుత్తూరు సుధాచారి, మహంకాళి శివకుమారాచారి, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## 197 మందికి ఉచితంగా రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు




**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కావలి పట్టణ వశిష్ట జూనియర్ కళాశాలలో టీమ్ సేవియర్స్, నేతాజి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 197 మందికి ఉచితంగా రక్తంగ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కళాశాలలో రక్తదానంపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్స్ సేవియర్స్ ప్రతినిధి కృష్ణ జాత్రి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే రక్తం, రక్తదాన ఆవశ్యకత, రక్తసంబంధిత వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రోడ్డుప్రమాదాల బాధితులు, ప్రసవించే తల్లులు, ఇతర ఆపరేషన్ పేషెంట్లతోపాటు పుట్టుకతోనే జన్యుసంబంధిత వ్యాధులైన తలస్సేమియా, హిమోఫిలియా కలిగిన బాలలకు రక్తం ఎక్కించాల్సిన అవసరం కలుగుతుందన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదన్నారు. మానవత్వం కలిగిన మరో వ్యక్తి రక్తదానంతోనే ప్రాణాలు కాపాడబడుతాయని తెలిపారు. 18సంవత్సరాలు వయసు నిండి, సాధారణ ఆరోగ్యం కలిగిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునన్నారు. ఈ సదస్సులో గుర్తింపుకార్డులు అందచేశారు. కావలి రెడ్‌క్రాస్ సిబ్బంది రక్తనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. టీమ్‌సేవియర్స్ సభ్యులు తనిష్క, తేజస్విని, శ్రావ్య, భవాని, జగదీష్, దీపు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## నబ్బీనగరంలో పౌష్టికాహార మాసోత్సవం



**ఆత్మకూరు, సెప్టెంబర్27ప్రభాతవార్త:** మండలంలోని నబ్బీనగరం అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త రత్నమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్స వాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నారాయణమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భవతి, బాలింతలు ఆకు కూరలు, గుడ్లు, పాలు తదితరాలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వీరు సమతుల ఆహారం తీసుకొని కడుపులో బిడ్డఆరోగ్యవంతంగా పెరిగేలా చూడాలన్నారు. అలాగే బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకొని పుట్టిన బిడ్డకు సరిపడా తల్లిపాలు ఇచ్చి ఆరోగ్యవంతంగా పెరిగేలా చూడాలనా న్నరు. కిశోరబాలికలు బలవర్ధకమైన ఆహారాన్ని తిని రక్తహీనత లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, వాసిలి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# రైల్వేట్రాక్ దాటుతుండగా అధ్యాపకుడికి తీవ్రగాయాలు



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడు జి.కోటేశ్వరరావు శుక్రవారం రైల్వేట్రాక్ దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో తీవ్రగాయాలు పాలయ్యాడు. ఆయనను వెంటనే కావలి వైద్యశాలకు తరలించారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు పంపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 23వ వర్ధంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** భక్తవత్సల నగర్‌లో రెవెన్యూ భవన్‌కు కేటాయించిన స్థలంలో కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సంఘం అధ్యక్షులు, ఏపిజెఎసి, అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, జేసి కె. కార్తీక్, డీఆర్ఓ ఎస్. లవన్న, కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ సతీమణి కామాక్షి సుధాకర్ ప్రసాద్ సతీమణి కామాక్షి సుధాకర్ ప్రసాద్ వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ అందరు ఉద్యోగుల కోసం, వారి సమస్యల సాదనలో పొందవలసిన రాయితీలు పొందటం కోసం అప్పటి ప్రభుత్వాలతో రాజీ లేని పోరు జరిపి అన్నీ సాధించే వారని, ఆయన అటు రెవెన్యూ సంఘం లోను ఇటు ఎన్‌జిఓ సంఘం లోను రెండింటిలో ఏక సమయంలో జనరల్ సెక్రటరీగా పని చేసి పదవులకే వన్నెను, ఘన కీర్తిని తెచ్చి పెట్టారని ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవడం అంటే ఆయన ఆశయాలను వారసత్వంగా పొంది వాటిని ఉద్యోగులకు అందించటమేనని, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని కొనియాడారు. అలాగే భవిష్యత్‌లో సుధాకర్ ప్రసాద్ స్ఫూర్తిని, ఆశయాలను తీసుకుని భవిష్యత్ నాయకులు తయారు కావాలని బొప్పరాజు కోరారు. అలాగే, వరద బాధితులకు నష్టపరిహారం చెల్లింపు కోసం ఉద్యోగులుగా ఒక రోజు వేత్తనం చెల్లించినందుకు అందరం సంతోష పడుతున్నామని, కారణం, గతంలో ఎప్పుడూ లేనంతగా రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు సుమారు 400 కోట్లు విరాళాలు రావడం చాలా గొప్ప విషయమని, వంద బాధితులకు నష్ట పరిహారాన్ని పెంచి వారు కోల్పోయిన దానికి చాలా ఉపశమనం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా పరిపాలన మొదటు పెట్టిన ముఖ్యమంత్రి ప్రతి నెలా ఒకటవ తేదిన జీతం, పెన్షన్‌లను చెల్లిస్తునందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ గత ప్రభుత్వ హయాంలో 11వ పిఆర్‌సి అమలులో పూర్తిగా నష్టపోయిన ఉద్యోగులు ఈ ప్రభుత్వం వీలైనంత త్వరగా మధ్యంతర భృతి చెల్లించే విషయంపై దృష్టిపెట్టి త్వరలోనే ఉద్యోగులకు శుభవార్త చేస్తారని, ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత, కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిజేఏసి అమరావతి కో చైర్మన్ జనకుల శ్రీనివాసరావు, కోశాధికారి కనపర్తి సంగీత రావు, అవుట్సో ర్సి ంగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, ఏపి పంచాయితీ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర బొప్పరాజు, పలిశెట్టి దామోదర రావు, రామిశెట్టి వెంకట రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి



**వెంకటాచలం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** నిత్య సర్వేపల్లి శాసన సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి,తనయుడు సోమిరెడ్డి రాజగో పా ల్‌రెడ్డిపై వైసిపినాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని,తెలుగు యువ త సర్వేపల్లి నియోజకవర్గ అదికార ప్రతి నిధి సండి రమేష్ పేర్కొన్నా రు. వెంక టాచలంలో టిడిపి కార్యలయంలో విలేక ర్లు సమావేశము ఏర్పాటు చేసి మాట్ల డా రు. గతంలో పని చేసిన నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్ట లేదన్నారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు చూసి ఓర్వలేక నిత్యం అసత్య ఆరోపణలు చేయడం దారుణమన్నారు,ఇకనైనా మా నాయకుడుపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## సొమ్ము చేసుకుని వదిలేస్తారా..?

### సైడ్ కాలవతో గొడవలు కేసులు



**విడవలూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** మండలంలోని చౌకచర్ల పంచాయితీ తుమ్మగుంట అరుంధతివాడ కాలనీలో సైడ్ కాలవల నిర్మాణంలో లేకపోవడంతో మురికి నీరు నిల్వచేరి ప్రజలను అనారోగ్యాలు గురవుతున్నారని స్థానిక ప్రజలు వాపోయారు. గత ప్రభుత్వంలో సైడ్ కాలువ నిర్మాణం కోసం కొంత నిధులు రావడం జరిగింది. అయితే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా సైడ్ కాలువ నిర్మాణం చేసి సొమ్ము చేసుకుని వెళ్లిపోయాడని తెలియజేశారు. మురికి నీరు సక్రమంగా కాలువల్లోకి వెళ్లాలంటే ఎత్తుప్రాంతం నుండి దిగువ ప్రాంతంకు వెళ్లాలి కానీ ఈ కాలనీలో దిగువ నుండి ఎగువకు సైడు కాలువ నిర్మించడం గమనార్హం. ఈ సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సైడ్ కాలవలో మురికి నీరు నిలిచిపోయాయి. దీంతో కాలనీ వాసులు గొడవలు పడుతూ కేసుల వరకు వెళ్లిన సంఘటన తెలిసిందే. అధికారులు ఈ సమస్యను పరిశీలించి సైడ్ కాలవలో సక్రమంగా పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వేతనాలు పెంపు కొరకు పంచాయతీ కార్మికులు మెరుపు సమ్మె



**ఉలవపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** ఉలవపాడు పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు వేతనాలు పెంచాలని రూ.16వేలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పనులను బహిష్కరించి పంచాయతీ ఆఫీసు వద్ద బైటాయించి మెరుపు సమ్మెకు దిగారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఆందోళన చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌కి పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అప్పటి వరకు విధులకు హాజరు కామని తేల్చి చెప్పారు. పంచాయతీ కార్మికుల ఆందోళనకు సీఐటీయు జిల్లా నాయకులు జవీబీ కుమార్ మద్దతుగా పాల్గొని మాట్లాడారు పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారని, వీరి సమస్య చాలా న్యాయమైందని, ప్రజలంతా వదిలిన మలినాలు, చెత్తా చెదారం తో నిండి ఉన్న వీధులను ఉంచుతారని పేర్కొన్నారు. అలాంటి పనులుసమాజంలో మరెవ్వరు చేయరని, తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు ఆర్.మోహన్ మద్దతుగా పాల్గొని మాట్లాడారు అనంతరం గ్రామ సర్పంచ్, కార్యదర్శి, ఉప సర్పంచ్, అధికార ప్రతిపక్ష ప్రతినిధులతో చర్చలు జరిగాయి. వేతనాల పెంపు కొరకు సోమవారం నాడు పంచాయతీ పాలకవర్గం సమావేశమై నిర్ణయం చేస్తామని, మీ వేతనాలను పెంచుతామని హామి ఇచ్చారు. దీంతో సమ్మె విరమించారు. సోమవారానికి వేతనాలు పెంపుదల కానట్లయితే నిరవధిక ఆందోళన చేయడానికి వెనకాడబోమని కార్మికులు హెచ్చరించారు. కార్మికులు నరసింహం, బ్రహ్మయ్య, కామాక్షమ్మ, సునీత, రేఖ, ఏసమ్మ, మీరయ్య పాల్గొన్నారు.

## కాకుటూరులో అంగన్‌వాడీ సమావేశం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 27, ప్రభాతవార్త** ఐసీడీఎస్ పరిధిలో గత నెలరోజులుగా జరుగుతున్న అంగన్‌వాడీ పోషణ మహ్ కార్యక్రమంలో బాగంగా శుకృవారం మండలంలోని చెర్లోపాలెంలో నిర్వహించారు. సూపర్‌వైజర్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గర్భవతులు బాలింతలు హాజరైనారు. తక్కువ ఖర్చుతో గూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, పారిశుధ్యం,హేండ్‌వాష్ తదితర అంశాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు.సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులు సూచించారు. హెచ్‌ఎం సుకన్య,అంగన్‌వాడీ సిబ్బంది వెంకటేశ్వరమ్మ, హైమావతి, సౌజన్యతదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటే మంచి ఆరోగ్యం

**ఉలవపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని ఉలవపాడు ఐసీడీఎస్ సీడీపీఓ టి.అరుణ తెలిపారు. ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో కరేడు సెక్టా ర్‌లో వాకా గ్రామంలో వీరేపల్లి సెక్టార్‌లోని చాకిచర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన పోషకాహార మాసోత్స వాల్లో ఆమె మాట్లాడారు. పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనత ఏర్పడుతుందన్నారు. ఇంటిలో అందుబాటులో ఉండే వస్తువులతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టికాహార పదార్థాలు లభ్యమయ్యే ఆహార పదార్థాలను తయారు చేసుకోవచ్చని వివరించారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందరికి అందించాలని సూచించారు. చాకిచెర్ల గ్రామ ప్రెసిడెంట్ వి.విజయమ్మ, సూపర్‌వైజర్లు కే.అంజమ్మ, ఎం.నాగలక్ష్మీ, ఏ.విజయలక్ష్మీ, స్థానిక టీడీపీ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఎంపీ వేమిరెడ్డి ఎన్నిక కావటం హర్షదాయకం



**కందుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అరుదైన ఘనత పార్లమెంట్‌లో దక్కించుకున్నారు. ప్రతిష్ఠాత్మకమైన పార్లమెంట్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఆయన నియమితులైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమిస్తూ గురువారం పార్లమెంట్ భవన్ నుండి బులెటిన్ విడుదల అయింది. పార్లమెంట్‌లోని లోకసభ, రాజ్యసభ నుంచి సభ్యులను ఇందుకు ఎంపిక చేశారు. అందులో భాగంగా టీడీపీ తరుపున ఎంపీగా ఘన విజయం సాధించి నెల్లూరు లోకసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఎంపిక అయ్యారు. ఈ ఎన్నిక వల్ల నెల్లూరు జిల్లాకే కాక మనందరికి ఎంతో గర్వ కారణమని సుబ్బారెడ్డి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## కామాక్షి దేవికి విశేష పూజలు



**విడవలూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** మండల కేంద్రం కామాక్షి నగర్ కాలనీలో వెలసియున్న కామాక్షి తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. అదే విధంగా సాయంత్రం పూల అలంకరణ అర్చకులుచే అలంకరించడంతో అమ్మవారు భక్తులకు ఆదిపరాశక్తి రూపంలో దర్శనమిచ్చారు. రాత్రి భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం భక్తులకు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పల్లెపాడులో పైపులైన్ ఏర్పాటుపై ఆందోళన



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** భారత పెట్రోలియం కంపెనీ లిమిటెడ్ పైపులైన్ తవ్వకాలు తమ గ్రామంలో జరపవద్దంటూ ఆందోళనకు దిగారు పల్లెపాడు గ్రామస్తులు. మండలంలోని పల్లిపాడు గ్రామంలో శుక్రవారం బీపీసీఎల్ కంపెనీ కృష్ణాపట్నం పోర్టు నుండి హైదరాబాద్ వరకు మల్టీ పర్ప స్(పెట్రోల్, డీజిల్, గ్యాస్) వంటివి సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు పొంది ఉంది. రైతులకు చెల్లించాల్సి న డబ్బును 1962 యాక్ట్ ప్రకారం ఎకరాకు రూ.5లక్షలు వంతున రూ.5లక్షలలో 10 శాతం అంటే రైతుకి ఎకరానికి రూ.50వేలు వంతున చెల్లిస్తామని తెలపడంతో అందుకు రైతులు అంగీకరించలేదు. మాకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం 10శాతం చెల్లించాలంటున్నారు. అంతే కాకుండా పైపులైన్ భూమిలోకి 15 అడుగుల లోతులో కంపెనీ వారు 5 అడుగుల లోతులో మాత్రమే వేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న రైతులను అదుపులోకి తీసుకుని ఇందుకూరుపేట పోలీసు స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులు, దువ్వూరు రామ్‌మోహన్‌రెడ్డి, సీపీఎం నాయకులు ప్రసాద్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి



**గుడ్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** గుడ్లూరు మండలంలోని గుడ్లూరు- 2 సెక్టార్ నాయుడుపాలెం అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాసోత్స వ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ కామేశ్వరి పాల్గొని మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిరు ధాన్యాలు, పండ్లు, పాలు, గుడ్లు, ఆకు కూరలు, కాయ కూరలు, ఇవ్వన్నీ తీసుకోవడం వలనపౌష్టికాహార లోపాన్ని తగ్గించవ్చని, రక్తహీనతను నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేతులను శుభ్రం చేసుకునే పద్ధతులు, డయేరియాను నివారించడాన్ని ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌనిక, స్కూల్ టీచర్ డి.ఉషారాణి, గ్రామ నాయకుడు డి.వీరయ్య, మహిళా పోలీసులు పి.సుభాషిణి, పీఎస్ జగన్, అంగన్‌వాడీ కార్యకర్తలు జి.సుజాత, బీవీ హైమావతి, జి.సుమతి పాల్గొన్నారు.

## 28న వైసీపీ ఆధ్వర్యంలో జనార్ధన స్వామి ఆలయంలో పూజలు



**కందుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28న ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా కందుకూరు పట్టణంలోని జనార్ధన స్వామి ఆలయంలో వైఎస్సా ర్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున వైఎస్సా ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సి ందిగా పట్టణ అధ్యక్షులు ఎస్‌కే రఫీ కోరారు.

## గుర్రం జాషువా జయంతి సభను జయప్రదం చేయండి



**ఉలవపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నేడు కందుకూరు పట్టణంలో జరిగే గుర్రం జాషువా 129వ జయంతి సభను జయప్రదం చేయాలని రావినూతల ముత్తు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం కరేడు గ్రామంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉలవాపడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రావినూతల ఐజాక్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యఓఉలు కరేటి గోపాల్, మండల కోకన్వీనర్ పున్నేపల్లి శ్రీనివాసులు మాదిగ, ఎమ్మార్పీఎస్ కరేడు గ్రామ అధ్యక్షులు కరేటి ఏలియా మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎస్‌ఎం జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం



**ఉలవపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** ఉలవపాడు జీవీఎస్‌ఎం జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పర్యాటక దినోత్స వ ఆవశ్యకతను వివరించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులకు స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సి పాల్ గారపాటి గోపిచంద్, ప్రకాష్, అధ్యాపకులు, రఫీ, గంగాభవాని, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, మల్లిఖార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## టీచరు హనుమంతరావుకు పౌరసన్మానం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 27, ప్రభాతవార్త** మండలంలోని అయ్యవారిపల్లె యూపీ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న ముతకని హనుమంతరావుకు గురువారం పౌరసన్మానం జరిగింది.ఆయన సేవలు పలువురికి ఆదర్శమని సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కొండల రావుతోపాటు ఎంఈవోలు మల్లికార్జునరా వు, రవికుమార్‌లు అన్నారు.ఈ ఏడాదికి ఆయన నెల్లూరు జిల్లాలోఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైనారు.ఈ మేరకు జిల్లాయంత్రాంగం ఆయనను ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రకటించారు.సన్మానించారు.ఈ నేపధ్యంలో అయ్యవారిపల్లె గ్రామస్తులు తమ గ్రామానికి అరుదైన పురస్కారం లభించడంతో హర్షం వ్యక్తం చేశారు.సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తమ గ్రామానికి దక్కిన అరుదైన పురస్కారాన్ని పురస్కరించుకొని తమ పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంతరావుకు ఘనంగా పౌరసన్మానం చేశారు.పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖాధికారులు రవికుమార్,మల్లికార్జున్‌లు హాజరైనారు.ఈ సందర్భంగా సర ్పంచ్ దేగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటవీప్రాంతంలో గల అయ్యవారిపల్లె ఉపాధ్యాయుడు హనుమంతరావుకు అవార్డురావడం తమ గ్రామానికి సైతం గుర్తింపు లభించిందన్నారు.ఎంఈవోలు మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా హనుమంతరావు ఎంపికకావడంతో జిల్లాలో మండలానికి ప్రాధాన్యత లభించిందన్నారు. ఆయన సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఎంఈవోలుతో పాటు సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ మద్దులూరి మాలకొండరాయుడు గ్రామస్తులు పూర్వవిద్యార్థులు వేమూరి రాజా, ఆవుల సురేష్,పాలేటి కొండయ ్య,టంకం కొండలరావు,ఉపాధ్యాయ సంఘనేతలు మన్నం మాధవరావు, గోళ్లమాధవరావు,నలదలపూరు హెచ్‌ఎంలు బి.మాధవరావు,ఎం లెనినా,తిరుమలరావు,తదితరులు పాల్గొని హనుమంతరావును ఘనంగా సనా ్మనించారు. అనంతరం మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రసాదరావును సైతం సన్మానించారు.

## జాఫలాపురంలో పోషణ మాసోత్సవాలు



**సైదాపురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** రాపూరు ప్రాజెక్టు పరిధిలోని మండలంలో ఉన్న జాఫలాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో రాపూరు సీడీపీఓ సునంద ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసోత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సునంద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.రాధిక, అంగన్‌వాడీ పరిధిలో ఉన్న చిన్న పిల్లల తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు చేతులు శుభ్రం చేసుకునే పద్దతులపై, రక్తహీనత, డయేరియా నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ రత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ ఆరోగ్యంపై విద్యార్ధులకు అవగాహన



**సైదాపురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** పోషణ మాసోత్సవాల్లో భాగంగా రాపూరు ప్రాజెక్టు పరిధిలోని మండలంలో ఉన్న ఊటుకూరు హైస్కూల్ నందు సీడీపీఓ సునంద ఆధ్వర్యంలో విద్యార్ధులకు పోషణ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషణ ఆరోగ్యం, రక్తహీనత, పోషణతో ముడిపడి ఉన్న ఐదు రకాల అంశాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, అదే విధంగా చేతులు శుభ్రం చేసుకునే వాటిపై అవగాహన విద్యార్ధులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సులభతరమైన బోధనపై దృష్టి పెట్టాలి



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాత వార్త** : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సులభతరమైన బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టేలా ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలని ఎంఈవో -2 చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు కూడా ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు బలవర్థకమైన పౌష్టికాహారం అందించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాత వార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించే అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం విడవలూరు మండలానికి సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా ఈ కార్యక్రమాలను నిర్వహించి గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై మరింత అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి నెల తప్పకుండా విద్యార్థుల బరువు, ఎత్తు తీసి వాటిని ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీకి సంబంధించి ఆన్‌లైన్‌లో చేసే కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అదే విధంగా విధుల పట్ల నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో తయారు చేసే పౌష్టికాహార ప్రదర్శనను సమావేశంలో ఏర్పాటు చేశారు. సూపర్‌వైజర్లు రాధిక, ఉమా, రమణి, సుమిత్ర, ప్రసన్న, ప్రమీల, పద్మావతి, నిర్మల, నాగభూషణమ్మలు ఉన్నారు.

## చేజర్ల నివాళులు



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సజ్జా అశోక్ తండ్రి శ్రీధర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం కోవూరులోని వారి నివాసంలో ఆయన పార్థివదేహానికి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. టీడీపీ నాయకులు విజయ్, మురళీకృష్ణారెడ్డి, సూర్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అన్నదానం

**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కోవూరులోని షిరిడీ సా యి మందిరంలో శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. చింతా రమణారెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి చింతా రమణమ్మ ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రసన్న ప్రత్యేక పూజలు

కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : వైసీపీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరులోని లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలను కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వామివారి లడ్డు పవిత్రతను, తిరుమల విశిష్టతను దెబ్బతీసేందుకు ప్రయత్నించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాపాలను ప్రక్షాలన చేయాలని కోరుతూ ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

## సర్వేపల్లిలో పోషక ఆహార మహోత్సవాలు



**వెంకటాచలం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** మండల పరిదిలోని సర్వేపల్లి సెక్టార్ పరిదిలోని సర్వేపల్లి అంగన్‌వాడి కేంద్రములో పోషక ఆహార మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపివో విజయలక్ష్మి పాల్గొన్ని మాట్లడారు. గర్భిణిలకు సీమంతాలు నిర్వహించి ఆహార పోషక విషయాలపై అవగాహన కల్పించారు. బాలింతలకు పోషక ఆహార నియమాలను వివరించారు. గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాలు ద్వారా చేపట్టుతున్న కార్యక్రములు గురించి తెలియజేశారు. ఈకార్యక్రములో సూపర్ వైజర్లు పద్మజ, రమణమ్మ, ఎఎన్‌యం స్వరూప, తదితరులు పాల్గోన్నారు.

## బదిలీపై వెళుతున్నఉద్యోగులకు సన్మానం



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కెనరాబ్యాంకు.2 లో క్లర్కులుగా సేవలను అందించి వేరువేరు ప్రదేశాలలో వున్న కెనరాబ్యాంకులకు బదలీపై వెళుతున్న జూగుంట సుజాత, షేక్‌ఆసిఫాలను డాక్టర్ చీదరాల చెన్నయ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వృత్తినే దైవంగా భావించే బ్యాంకుకు మంచి పేరు తీసుకొని వచ్చిన వీరిద్దరు బదలీపై వెళ్ళడం కొంత బాధగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ చైతన్య ప్రకాష్, సెకండ్ మేనేజర్ రాజప్రవీణ్, బ్యాంకు సిబ్బంది పాల్గోన్నారు. బదీలపై వెళుతున్న జూగుంట సుజాత, షేక్ ఆసిఫాలను అభినందించారు.

## గర్భవతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** మండలంలోని మామిడిపుడి పంచాయితీ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు అంగన్వాడి ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించి సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్ర మోహన్ రెడ్డి పిల్లపాపలతో ఆరోగ్యంగా ఉండాలని గర్భవతులను ఆశీర్వదించారు. అంగన్‌వాడిలో పిల్లలకు ప్రభు త్వం పౌష్టికాహారం అందజేస్తుందని, గర్భవతులు కూడా అంగన్‌వాడి కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ ఎన్. మంజుల, టీచర్లు కె. పావని, లక్ష్మీ, గీతాదేవి, ఎన్. రాజేశ్వరి, ఎస్‌కె షాహిదా, హెల్పర్లు స్వప్న కళ, వెంకటమ్మ, శిరీష తదితరులు ఉన్నారు.

## మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ముత్తుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నీలం వెంకట సాయి లిఖిత 13వ వర్ధంతి సందర్భంగా గీతామాయి బాల భవనంలో శుక్రవారం అన్నదానాన్ని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ పాప వర్ధంతి సందర్భంగా ప్రతి ఏట ఏదో ఒక్క చోట అన్నదాన కార్యక్రమం, దుస్తులు పంపిణీ, వృద్ధులకు దుప్పట్లు, పిల్లలకు వస్త్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో గీతామాయి బాలల ఆశ్రమంలో పాప జ్ఞాపకాలు గుర్తించుకుంటూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ నాయకులు అబ్దుల్ షఫీ ఉల్లా, మత్స్యకార విభాగ నాయకులు అక్కయ్యగారి ఏడుకొండలు, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డా. ఎం టైటస్ నిర్మల్ కుమార్ అసిస్టెంట్ నేషనల్ మైనారిటీ రైట్స్ అఫైర్స్ చీఫ్‌గా బాధ్యతలు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** డా. ఎం టైటస్ నిర్మల్ కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్బోదయ కళాశాలను నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ద్వారా భారత ప్రభుత్వ సహకార వ్యవహారాల మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ నేషనల్ మైనారిటీ హక్కుల వ్యవహారాల చీఫ్‌గా నియమించింది. డా. కుమార్ అణగారిన పేదలకు, 200 మంది హెచ్ఐవి పాజిటీవ్ పిల్లలకు న్యూట్రిషియోస్ ఫుడ్ ప్యాకెట్లు, 50 మంది కుష్ఠ వ్యాధులు, 20 మంది క్షయ రోగులకు, పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఆధాయాన్ని పెంచే కార్యక్రమాలు, పాఠశాల తర్వాత పిల్లలకు సోయాబీన్ పాలు వంటి ఎన్నో సేవలు అందిస్తున్నారు. వితంతువులకు పెన్షన్, పిల్లలకు విద్య, పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాలు, మద్యపాన వ్యసనాలపై అవగాహన శిబిరాలు మొదలైన అనేక మంది చిన్నారుల ప్రాణాలను కాపాడి అనేక స్వయం పోషణ కార్యక్రమాలు చేశారు. ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా తన విలువైన సేవలను అట్టడుగు వర్గాలకు విస్తరింపజేస్తున్నాడు. అతని నిరుపేద సేవలకు గుర్తింపుగా, అతను మానవ హక్కులను పరిరక్షించడం, ప్రతి మనిషికి సామాజిక న్యాయం చేయడం చట్టం ముందు అందరూ సమానం, దేశాన్ని నేర రహిత దేశంగా మార్చడం వంటి బాధ్యతలతో అసిస్టెంట్ నేషనల్ మైనారిటీ హక్కుల వ్యవహారాల చీఫ్‌గా నియమించబడ్డారు. ఈ నియామకాన్ని ఎన్ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ ద్వారా డాక్టర్ సిహెచ్ విజయ మోహన్ రావు, డైరెక్టర్ జనరల్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్, డా. సిహెచ్ ప్రవీణ్ రావు, డైరెక్టర్ జనరల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అదే కాపీని ఏపి గవర్నర్, ఏపి ముఖ్యమంత్రి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కమిషనరేట్స్ ఆఫ్ పోలీస్ డిపార్ట్‌మెంట్లకు ఫార్వార్డ్ చేస్తారు.

## వవ్వేరులో కోలహలంగా వెల్‌బేబిషో



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు హెచ్‌డబ్ల్యూ,బిసి అంగన్ వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల వ్యవహరించారు. ఈకార్యక్రమంలో వెల్‌బేబిషో నిర్వహించారు. సంవత్సరంలోపు బిడ్డ ఇమినైజేషన్ పూర్తిఅయి వయస్సుకు తగ్గ బరువు వున్న పిల్లలను గుర్తించి వెల్ బేబి షోకింద వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శకుంతల మాట్లాడుతు తల్లులు గర్భవతులు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. తద్వారా రక్తహీనత అరికట్ట వచ్చునని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టికాహారం, పండ్లు, గుడ్లు, తల్లులకు, గర్భవతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎం ఎన్. విజయలక్ష్మీ, ఆశావర్కర్ పి.లక్ష్మీ, స్కూల్ టీచర్ ఎస్.శైలజ, ఎడబ్లూబ్లూ బి రాజేశ్వరీ, డి.సలోమి, టి, పద్మావతి, హబీబున్నీసా, వాసవి, సిందూర, వనజ, ఎడబ్లూహెచ్ పి.నాగమణి, ఎన్.వాణి తల్లులు, గర్భవతులు పాల్గోన్నారు.

## డెంగ్యూపై విద్యార్దులకు అవగాహన



**జలదంకి, సెప్టంబర్27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణక్రాక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్దులకు శుక్రవారం డెంగ్యూవ్యాదిపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. జలదంకి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్ వర్షాకాలంలో ఈవ్యాదికారక దోమల నివారణకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. దోమ మన ఇంటి పరిసరాలు, వాడుకనీరు, వర్షపునీటి నిల్వలలో వృద్ధిచెందుతుందని తెలిపారునీరు నిల్వవుండకుండ ఎప్పటికప్పుడు డ్రైచేయడంద్వార వాటి వృద్ధిని అరికట్టవచ్చున్నారు. కావలి సబ్‌యూనిట్ అదికారి నరసయ్య మాట్లాడుతుప్రతి గ్రామంలో దోమల లార్వ నిర్మూలన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కావున ప్రజలు తమ నివాసాల పరిసరాలు శుభ్రంగవుంచుకోవడంతోపాటు నీటి నిల్వలు లేకుండ చర్యలు తీసుకోవాలని సూసించారు. పాఠశాల ప్రధానోపాద్యాయురాలు లలిత ఆధ్వర్యంలో జరిగిన అవగాహనలో ఉపాద్యాయులు, విద్యార్దులతోపాటు ఆరోగ్య కార్యకర్తలు రమణయ్య ,వజ్రమ్మ, ఆశావర్కర్లు శ్రీదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 3 నుండి 12 వరకు పోతుకోండ అంకాళపరమేశ్వరీ దశరా ఉత్సవాలు



**వేపినాపి(రాపూరు), సెప్టంబరు27ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న మండలంలోని వేపినాపి గ్రామ దేవత అయిన శ్రీ పోతుకోండ అంకాళ పరమేశ్వరీ దేవి శరన్నవ రాత్రోత్సవాలు అక్టోబర్ 3వ తేది గురు వారం నుండి అక్టోబర్ 12వ తేది శనివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన పాప కన్ను కుటుంబీకులు తెలిపారు. శరన్నవ రాత్రోత్సవాలో బాగంగా 3వ తేది పాడ్యమి రోజు అమ్మవారికి శ్రీ అంకాళ పరమేశ్వరీదేవి అలంకారం, 4వ తేది విదియ నాడు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం, 5వ తేది తదియ నాడు శ్రీ గాయత్రీ దేవిఅలంకారం, 6వ తేది చవితి నాడు శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, 7వ తేది పంచమి నాడు శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి అలంకారం, 8వ తేది షష్టినాడు శ్రీ సరస్వతీ దేవి అలంకారం, 9వ తేది సప్తమినాడు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం, 10వ తేది అష్టమి నాడు శ్రీ దుర్గా దేవి అలంకారం, 11వ తేది నవమి నాడు శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకారం, 12వ తేది విజయ దశమి నాడు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం నిర్వహించనున్నట్లుతెలిపారు. దశరా నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ప్రతి నిత్యం హోమాలు, అమ్మవారికి అభిషేకాలు, మద్యాహ్నంఅన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పెద్ద ఎత్తునభక్తులు అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో పాల్గోని అమ్మవారిని దర్శించుకోని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## కండలేరులో 21.056 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), సెప్టంబరు27ప్రభాతవార్త** జళాశయంలో శుక్రవారం ఉదయానికి 21.056 టీయంసీల నీటిమట్టం వున్నట్లుకండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలి పారు. ఇందులో జళాశయంలోకి వరదనీటి రూపం లో 100 క్యూసెక్కుల నీరు, సోమశిల కండలేరు ఫ్లడ్ కెనాల్ ద్వారా సోమశిల జళాశయం నుండి 9400 క్యూసెక్కుల చోప్పున మొత్తం 9500క్యూసెక్కుల నీరు జళాశయంలోకి ఇన్‌ఫ్లోగా వుందన్నారు. అవుట్ ఫ్లోగా చెన్నై తాగునీటి అవసరాల నిమిత్తం1100 క్యూసె క్కులు, పిన్నేరు వాగుకు 40 క్యూసెక్కులు, రాపూరు మండల తాగునీటి అవసరాలకు 5 క్యూసెక్కులు1వ బ్రాంచి కెనాల్‌కు 10 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 20 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిస్ ద్వారా 120 క్యూసెక్కుల నీరు చోప్పున మొత్తం 1295 క్యూసెక్కుల నీరు జళాశయం నుండి అవుట్ ఫ్లోగా వెలుతుందన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**మర్రిపాడు, సెప్టెంబర్27ప్రభాతవార్త:** గురుపూజోత్సవం సందర్భంగా మర్రిపాడు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన కదిరినాయుడుపల్లి కాంప్లెక్స్‌కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు కుంటనీళ్ళపాడు ప్రధానోపాధ్యాయుడు యలగాల శ్రీనివాసులు, పడమటి నాయుడుపల్లి బిసి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాహిన్‌బేగంలను కదిరినాయుడుపల్లి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు పడమటి నాయుడుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ ఇరువురు ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొంది ఉత్తమ గురువులుగా గుర్తింపు పొందారన్నారు. ఈకార్యక్రమంలో కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, విశ్రాంతమండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, కదిరినాయుడుపల్లి స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ విజయభాస్కర్‌రెడ్డి , చుంచులూరు ఉన్నతపాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డివి.రమణయ్య, కాంప్లెక్స్ లోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రత్నయ్య, సుబ్బయ్య, వెంగయ్య, వెంకటరెడ్డి, సునీత, మడమటి నాయుడుపల్లి ప్రాథమికోన్నతపాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ నాగమణి, ఉపాధ్యాయులు పెంచలరావ్, మల్లిఖార్జున స్వామి, అశోక్, శ్రీనివాసులు, రమణ, విజయారెడ్డి, సుబ్బారెడ్డి, శివయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, సుధాకర్, భాగ్యలక్ష్మి, మండల విద్యాశాఖ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం



**వింజమూరు, సెప్టెంబర్27ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో నిర్మాణంలో ఉన్న గృహాలపై శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో హౌసింగ్ ఎఇ ఫిరాన్ , ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మురళీ కృష్ణలు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండలంలోని వర్క్‌ఇన్స్‌పెక్టర్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు , గృహనిర్మాణ ప్రత్యేకాధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎఇ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, మన ఇల్లు, మన గౌరవం పథకం కింద మంజూరైన గృహనిర్మాణాల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేసుకునేలా ప్రత్యేకాధికారులుగా నియమించబడిన వారు వారికి కేటాయించిన సచివాలయాల పరిధిలోని గృహనిర్మాణదారులతో సమావేశమై నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసుకునేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలానికి కేటాయించిన ప్రత్యేకాధికారులు 12మంది బుక్కాపురం , చంద్రపడియ షేక్ షకీల, గుండెమడకల వైష్ణవి, శంఖవరం, వెంకటాద్రిపాళెం కె.శివనాగప్రసాద్, ఊటుకూరు , నందిగుంట వి.మనోహర్, చాకలికొండ, కాటేపల్లి బి.కృష్ణారావ్, జిబికెఆర్ ఎస్టీకాలనీ శ్రీనివాసులురెడ్డి, జిబికెఆర్ ఎస్టీ కాలనీ సుజాత, మహబూబ్ సుభాని, మధుసూధన్‌రెడ్డి, సయ్యద్ ఫిరాన్, మురళీకృష్ణ, ఎం.హమీద్, ఒ.రామ్మోహన్‌లు వారికి కేటాయించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో సమావేశమై నిర్మాణాలపై ఉన్న అపోహలను తొలగించి ఆర్థికంగా వెనుకబాటువారికి ఇంటి నిర్మాణానికి పొదుపు గ్రూపుల్లో ఉన్నవారికి రుణాలు మంజూరు విషయంపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు లోపు గృహనిర్మాణాలను పూర్తిచేసుకోవాలనివారు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగా పోటీలకు ఎంపికైన చాకలికొండ విద్యార్థులు



**వింజమూరు, సెప్టెంబర్27ప్రభాతవార్త:** స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న ఉదయగిరి నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికల్లో వింజమూరు మండలం చాకలికొండ ఆర్‌కెఉన్నతపాఠశాల విద్యార్థులు యోగాలో నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్ తెలిపారు. వింజమూరు జడ్పీ హైస్కూల్లో నియోజకవర్గ స్థాయిపోటీల్లో అండర్ 17బాలుర విభాగంలో జి.లోకేష్, ఆర్.మణి, అండర్-17బాలికల విభాగంలో ఎస్.వైష్ణవి, వి.బాలర్షిణి, ఎల్.లక్ష్మి, లీలావతి, అండర్-14బాలుర విభాగంలో జి.జగదీష్, పి.మధులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వెలుగోటి కృష్ణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒను మర్యాదపూర్వకంగా కలిసిన పిఆర్‌ఎఇ



**వింజమూరు, సెప్టెంబర్27ప్రభాతవార్త:** వింజమూరు ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాసులురెడ్డిని శుక్రవారం పంచాయతీరాజ్ ఎఇ తిరుమలయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎఇ తిరుమలయ్యను మండలంలో పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా జరుగుతున్న పనులగురించి వివరాలు తెలుసుకున్నారు. మంజూరైన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వర్క్‌ఇన్స్‌పెక్టర్ పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలి

**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త - వైద్యం** కుష్టు వ్యాధిని ప్రారంబ దశలోనే గుర్తిస్తే వ్యాధిని నివారించవచ్చునిఅడిషనల్ డీఎంహెచ్ఓ షేక్ ఖాదర్ వల్లి అన్నారు. శుక్రవారం నగరంలోని పీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కుష్టి వ్యాధిపై ఖాదర వలి అన్ని సెక్టార్ల డీపీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరితగతిన కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి ఎండీటీ మందులు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన ఎల్సిడీసీ కార్యక్రమంలో మిగిలిపోయిన అనుమానిత కేసులను త్వరితగతిన గుర్తించి వారికి మందులు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర చిన్న పిల్లలను అనుమానితులుగా గుర్తించినప్పుడు తప్పనిసరిగా న్యూక్లియస్ టీమ్‌గాని డీఎల్‌ఏటీఓ గాని తప్పనిసరిగా చూడాలని సూచించారు. ఫిజియోథెరపిస్టు నరసింహులు అంగవైకల్యం గల వారికి ఈనెల 11 మరియు 12వ తేదల్లో డీపీఎంఆర్ కార్యక్రమాన్ని వారి పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీహెచ్ వార్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ఫిజియోథెరపిస్టు నారాయణ, పీఎంఓ డీపీఎంఓలు పాల్గొన్నారు.

## రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్‌ని గెలిపించండి



**బిట్రగుంట, సెప్టంబర్27, ప్రభాతవార్త:** ఈఏడాది డిశంబర్ నెలలో రైల్వే కార్మిక సంఘాలకు జరిగే ఎన్నికల్లో రైల్వే మజ్దూర్ యూనియ న్‌ని రైల్వే కార్మికులు బలపరచాలని బిట్రగుంట రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ నేతలు కోరారు. డివిజన్ పరిధిలోని శ్రీవేంకటేశ్వ రపాళెం నుండిపడుగుపాడు వరకు రైల్వే స్టేషంలలో పనిచేస్తున్న కార్మికులను కలసి మ జ్దూర్ యూ నియన్‌ని బలపరాచలని విజ్ఞప్తిచేశారు. కార్మికుల సమస్యలకోసం నిరంతరం మజ్దూర్ యూనియ న్ పోరా డుతున్న విషయాన్ని వారు గుర్తుచేశారు. తమ యూనియన్ గుర్తయిన జండాను గుర్తును గుర్తుం చుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిట్రగుంట మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన వెంకటశేఖర్, కార్యదర్శి సిహెచ్‌వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు సుధీర్, పిఆర్ బాబు, మధు, శ్రీ హరి, సురేంద్ర, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడుగృహనిర్మాణ లబ్దిదారులకు అవగాహనా సదస్సు

**మర్రిపాడు, సెప్టెంబర్27ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోశనివారం మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గృహనిర్మాణ లబ్దిదారులకు అవగాహనా సదస్సు జరుగుతుందని ఎంపిడిఒ నాగమణి తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకాల కిందమంజూరైన గృహనిర్మాల లబ్దిదారులకు అవగాహనా సదస్సు మర్రిపాడు మండలంలోని 17 సచివాలయాల్లో ఈకార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు.

## మన ఇల్లు - మన గౌరవంపై సమీక్ష సమావేశం



**సైదాపురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్, హౌసింగ్ ఏఈ భాస్కరరావు ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవంపై ఇంజనీరింగ్ అసిసెనంట్లకు, వెలుగు వీఓఏలకు ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 17 లేఅవుట్లకు సంబందించి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. లబ్దిదారులను లేఅవుట్ల వద్దకు రప్పించి ఎందువలన గృహం నిర్మించుకోలేకపోయాకో తెలుసుకుని వారికి పలు అవగాహన కల్పించాలని తెలిపారు. వెలుగు ద్వారా వారికి రూ.30వేలు నగదు, ఎన్ఈజీఎస్ ద్వారా 90 రోజులు పని దినాలు కల్పించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా మునిమనోజ్ బాధ్యతలు



**సైదాపురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** సైదాపురం మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా మునిమనోజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ మాట్లాడుతూ మండలంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఇప్పటి వరకు నిర్వహించే పల్స్ సర్వే వంటిలో జిల్లాలో సైదాపురం మొదటి స్థానంలో ఉందని, కొనసాగుతుందని తెలిపారు.

## పుట్టా దాతృత్వంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యాలయంలో ప్రజలు కూర్చు నేందుకు ఇబ్బంది కావడంతో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తహసిల్దారు కార్యాలయానికి ఆయన తండ్రి ,తల్లి దివంగత పుట్టా రామయ్యనాయుడు,పుట్టా సుబ్బమ్మ పేర్లతో బహుకరించారు. దీంతో తహసిల్దారు కార్యాలయానికి వచ్చే ప్రజలకు కూర్చునేందుకు వీలౌతుంది. అలాగే కోట్టాలు గ్రామంలో 5,నాగమాంబాపురంలో 3 సిమెంట్ బెంచీలు బహుకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఆ బెంచీలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అధికారులు ప్రజలు పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడుకి ధన్యవాదాలు చెబుతున్నారు.

## సమాజంలో చెడు ప్రభావాలను విడచి మంచిగా మెలగాలి



**కావలి రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** సమాజంలో చెడు ప్రభావాల నుంచి మంచిగా మెలగాలని కావలి అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్ సిన్హా తెలియచేశారు. కావలి సబ్‌జైల్ నందు శుక్రవారం కావలి మండలం లో క్‌అదాలత్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ము ఖ్య అతిథిగా కావలి అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్ సిన్హా పాల్గొని ఖైదీలకు న్యాయపరమైన సూచనలు, సలహాలు తెలియచేశారు. లీగల్ ఎయిడెడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, జైలు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరోసారి ఆగిన బుచ్చి మున్సిఫల్ భవన నిర్మాణం పనులు



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** అసంపూర్తిగా ఉన్న బుచ్చిరెడ్డిపాళెం మున్సి ఫల్ భవన నిర్మాణం ఎలాగైనా పూర్తి చేయాలని కమీషనర్ చంద్రశేఖరరెడ్డి శతవిధాలా ప్రయత్నించి దానిని ఒక కొలిక్కి తీసుకొని వచ్చారు. గత 5 రోజుల క్రితం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేత పనులు పునః ప్రా రంభానికి ఆమె చేత పూజలు కూడా చేయించారు. ఇటు రాయి తోలించారు. మెటల్ తోలించారు.కాని పని మాత్రం ప్రారంభం కాలేదు. అసలు విషయం ఏమిటంటే ఇసుక లేదు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ఇసుక లేక అనేక భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయి వున్నాయి. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవ చూపి ప్రభుత్వ పనులకు అయినా ఇసుక ఇప్పిస్తే పనులు జరుగుతాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను సత్కరించిన గుండ్లపల్లి



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** ఎపి టూరిజం డెవప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితుడైన ప్రకాశం జిల్లా టిడిపి అద్యక్షులు నూకసాని బాలాజిని కావలి టిడిపి సీనియర్ నేత గుండ్లపల్లి మురళియాదవ్ కలిసి దుశ్శాలువాతో సత్కరించి, పూలబొకె అందచేశారు. శుక్రవారం విజయవాడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మురళియాదవ్ కలిశారు. ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించ డంపట్ల అభినందనలు తెలిపారు. ప్రకాశంజిల్లా టిడిపి అద్యక్షు లుగా పార్టీకి ఎనలేని సేవలను చేశారని కొనియాడారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరో హించాలని మురళియాదవ్ కోరారు. నూకసాని బాలాజితో ఉన్న సన్నిహిత సంబంధాలను మరోసారి నెమరువేసుకున్నారు.

## ఏపిపద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్‌గా తాళ్ళ నరసింహస్వామికి ఘన సన్మానం



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం చేనేత కార్మికుల సామాజిక వర్గానికి చెందిన తాళ్ళ నరసింహస్వామిని తెలుగుదేశం నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరక్టర్‌గా తాళ్ళ నరసింహస్వామిని ఎంపిక చేయడం అభినందనీయమని తెలుగుదేశం నాయకులు చెంబేటి ప్రసాద్,దశరద్‌కుమార్, చింతం హరి, కుమార్, వద్ది వెంకటేశ్వర్లు, దోనిపర్తి రమణాలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నరసింహస్వామి కి ఏ పదవినిచ్చినా చిత్తశుద్ధితో చేస్తారని ఆయనకు ఈ పదవి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తాళ్ళ నరసింహస్వామికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించి స్వీట్లు తినిపించారు.

## విజిలెన్స్ సిఐగా శ్రీవారి రావు



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు విజిలెన్ ఎన్ఫోర్స్మెంట్ సిఐగా అక్కిశెట్టి శ్రీహరిరావు శుక్రవారం నెల్లూరులోని విజిలెన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు విజిలెన్స్ సిఐగా ఉన్న శ్రీహరి రావు బదిలీపై నెల్లూరుకి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి రాజేంద్ర కమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

## బుచ్చిరెడ్డిపాలెం రూరల్ విద్యుత్‌శాఖ రూరల్ ఏఇగా శ్రీనివాసులు



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** విద్యుత్‌శాఖ ఏఇగా జి.శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జి . శ్రీనివాసులు మాట్లా డుతు బుచ్చిరెడ్డిపాళెం రూరల్ పరిధిలో ఎటువంటి విద్యుత్ సమస్య లులేకుండా చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు.

## కావలి నూతన సబ్ రిజిస్ట్రార్‌గా యస్ సుమలతారెడ్డి



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కావలి నూతన సబ్‌రిజిస్ట్రార్‌గా యస్ సుమలతారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెను సూళ్లూరుపేట నుంచి కావలికి బదిలి చేశారు. కావలిలో పనిచేసిన సబ్‌రిజిస్ట్రార్ కొల్లి రాంబాబును ఒంగోలుకు బదిలి చేశారు. నెల్లూరుకు చెందిన సుమలతారెడ్డిని కావలికి సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించారు. ఆమె బాధ్యతలు స్వీకరించడంతో పలువురు కలిసి పుష్పగుచ్చాలను అందచేసి అభినందనలు తెలిపారు.

## కావలి నూతన ఎలక్ట్రికల్ డిఇగా రవికుమార్‌రెడ్డి



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కావలి ఎలక్ట్రికల్ నూతన డిఇగా రవికుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గూడూరు నుంచి కావలికి బదిలి అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఇ రవికుమార్‌రెడ్డిని ఉద్యోగులు, సంఘాల నేతలు పుష్ప గుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలిపారు. టిడిపి నేత మెట్టుకూరి అమరజీవిరెడ్డి ఆయనను దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు.

## నూతన ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి



**వింజమూరు,సెప్టెంబర్27(ప్రభాతవార్త):** మండల నూతన ఎంపిడిఒగా కె.శ్రీనివా సులురెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా బిసిపల్లి నుంచి బదిలీపై వింజమూరు వచ్చారు. నూతన ఎంపిడిఒకి ఎఒ మురళీ కృష్ణ,సిబ్బంది స్వాగతం పలికారు. శాలువాల కప్పి,పూలమాలలతో సన్మానించారు .ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జిల్లా అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ మండల కార్యాలయ సిబ్బంది సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చాంద్‌బాషా, జూనియర్ అసిస్టెంట్ సురేష్, అటెండర్ శిరీష, టైపిస్ట్ రఘునాధరెడ్డి, కార్యాలయ సిబ్బంది పెంచలయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్‌రిజిస్ట్రార్



**వింజమూరు, సెప్టెంబర్27(ప్రభాతవార్త):** వింజమూరు సబ్‌రిజిస్ట్రార్ విరిచర్ల కోటేశ్వరరావ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కోటేశ్వరరావ్ బుజబుజి నెల్లూరు నుండి బదిలీపై వచ్చారు. ఆయనతోపాటు జూనియర్ అసిస్టెంట్ గూడూరు నుండి వింజమూరుకు బదిలీపై వచ్చారు. ఆఫీస్ సబార్డినేటర్ కరిముల్లా లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సయ్యద్ మహబూబ్‌బాషా వెంకటగిరికి బదిలీ అ య్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావ్‌కు కార్యా లయ సిబ్బంది రేష్మా తదితరులు స్వాగతం పలికారు. ఈకా ర్యక్రమంలో బాలరాజు, మనోహర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ



**నెల్లూరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా శుక్రవారం నగరంలోని హరినాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ అబ్దుల్ అజీజ్‌కి శాలువా కప్పి పుష్ప గుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నేతలు తదితరులు అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## డీఎల్‌డీఏ ఈవోగా శ్రీనివాసరావు



కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : కోవూరులోని కొత్తూరు రోడ్డులో ఉన్న జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఎగ్జిక్యూటివ్ అధికారిగా డి. శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈ కేంద్రంలో ఈవోగా పనిచేస్తున్న సోమయ్య బదిలీపై నెల్లూరుకు వెళ్లగా మచిలీపట్నంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు కోవూరు డీఎల్‌డీఏలో బాధ్యతలు స్వీకరించారు.

## కోన డిప్యూటీ కమీషనర్‌గా పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి భాధ్యతల స్వీకరణ



**పెంచలకోన(రావూరు),సెప్టంబరు27(ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం డిప్యూటీ కమీషనర్‌గా పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శుక్రవారంపదవీ భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిసీగా వున్న కె. విజయ సాగర్ బాబును బదిలీ చేసి ఆయన స్థానంలోశ్రీనివాసుల రెడ్డిని కోన డిప్యూటీ కమీషనర్‌గా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఈ మేరకు ఆయన ముందుగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయస్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిం చారు. అనంతరం తన కార్యలయంలో భాధ్యతలు స్వీకరించారు.కోనకు వచ్చే ప్రతి భక్తునికి త్వరితగతిన స్వామి వారి దర్శనం అయ్యేల చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.కోన డిసీగా భాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసుల రెడ్డిని ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్యస్వాములు వేదమంత్రాలతో ఆశీర్వఛనాలు ఆందజేశారు. ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ ఇతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఎంపీడీవో డి ఈశ్వరమ్మను ఘనంగా సత్కరించిన సిబ్బంది



**ఉదయగిరి,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారిని డి ఈశ్వరమ్మ సా ధారణ బదిలీలలో భాగంగా ఉదయగిరి నుండి ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో శుక్రవారం రోజు స్థానిక స్త్రీ శక్తి భవన్లో మండల కార్యాలయ సిబ్బందిని సమన్వయనపరుచుకొని ఉదయగిరి ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ప్రజల అందరికీ ఎ్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సిబ్బందిని పూరమయుస్తూ ప్రజలు తో మమేకమై ఉండేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ మా ట్లాడుతూ ఉదయగిరి లో విధులు నిర్వహించినంత కాలం ఉదయగిరి మండల ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరచిపోలేనని తనపై ప్రజలు సిబ్బంది చూపించిన ప్రేమకు కృతజ్ఞత రాలునని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి కరిముల్లా నాగూర్ బి ఇమ్రాన్ తదితర మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుచ్చి ట్రాన్స్‌కో టౌన్ ఏఇగా మనోహర్



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ విద్యుత్‌శాఖ టౌన్ ఏఇగా మనోహర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు.గత కొంత కాలంగా బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌కి ఏఇ లేనందున రూరల్ ఏఇ సురేష్ ఆ బాధ్యత తీసుకొనివిధి నిర్వహణ చేస్తున్నారు.ప్రస్తుతం సురేష్ నెల్లూరు స్టౌనస్‌పేటకు బదలీ అయ్యారు. టౌన్ ఏఇగా మనోహర్‌బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు బుచ్చి టౌన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్క రిస్తాననని చెప్పారు.

## వరదబాదితుల సహాయార్థం 6లక్షల చేయూతను అందించిన అపుస్మా పాఠశాలలు



**నెల్లూరు,సెప్టెంబరు27 ప్రభాత వార్త-విద్య** విజయవాడ వరద బాధితులను అదుకు నేందుకు నెల్లూరు నగర అపుస్మా పాఠ శాల లనిర్వాహకులు ముందుకు వచ్చారు. నగరంలోని స్దానిక నేతాజీ పైలేట్ హైస్కూల్ అధినేత నేతాజీ సుబ్బారెడ్డి రూ. 400500,పార్ధసారది నగర్ లోని శ్రీ సదు ్గరు సిల్వర్‌ఒక్స్ పాఠశాల నిర్వాహకులు వెంక టాద్రి, షణ్ముక ఆచారిలు రూ.150600, అజంతా పాఠశాలల అధినేత వెంకటేశ్వరరెడ్డి రూ.41700,సాయి చైనతన ్య పాఠశాల నిర్వాహకులు రూ.20వేలు, మెత్తంగా ఒక ్గరో జులోనే అపుస్మా నగర శాఖ అద్వర్యంలోని పాఠశాలల కరస్పాండెంట్లు రూ.6లక్షల నగదను సేకరించి అపు స్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్,కోశాధికారి కృష్ణా రావు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాద్రి లకు అందజేశారు. ఈ సందర్భంగా నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు ప్రకృతి విపత్తులను సంభవించినప్పుడు అంతా ఒక్కటై ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. ఇటువంటి సమాయ సహకారాలు అందించటంలో తాము, తమ విద్యాసంస్దలు ఎల్లప్పుడు ముందు ఉంటాయని పేర్కొ న్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమంలో తమ విద్యార్ధులను కూడా బాగస్వాములను చేయటం సంతో షంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్ధుల్లో సమాజం పట్ల అవగాహన,మానవత విలువలు పెరుగుతాయన్నారు. జిల్లావ్యాప్తంగా సేకరించిన విరాళాలలను త్వరలో నిర్వహించే తమ అసోసియేషన్ రాష్ట్ర సదస్సులో మంత్రి నారా లోకేష్‌కు అందించనున్నామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు విరాళాల సేకరణకు తమకు సహకారం అందిస్తున్న అందరికి ధన్యవాదాలు తెలిపారు. అపుస్మా నగర అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రమేష్, కోశాధికారి అభిషేక్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు రామ్మెహన్‌రెడ్డి, వేదవతి సుబ్బారెడ్డి, నేతాజీ పాఠశాలల డైరెక్టర్ నరేంద్రరెడ్డి, సుబ్రామ్ పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అజీజ్‌ను సత్కరించిన మాలేపాటి



**కావలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్‌గా నియమితులైన నెల్లూరు పార్లమెంట్ టిడిపి అద్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ టిడిపి మాజి ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనను దుశ్శాలువాలతో సత్కరించి అభినందించి ఆలింగనం చేసుకున్నారు. అనంతరం కావలి నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై అబ్దుల్ అజీజ్‌తో సుదీర్ఘంగా మాలేపాటి చర్చించారు.

## ఎమ్మెల్యేకు రూ.93,396 విరాళాలు అందజేత



**కందుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు సాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. టీఆర్ఆర్ జూనియర్ కాలేజీ అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి రూ.48,396 చెక్కును వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకి అందజేశారు. బద్దిపూడి గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి రూ.10వేలు, కందుకూరు పట్టణానికి చెందిన పిరతల బాలాజీ రూ.10వేలు, పువ్వాడి రమేష్ రూ.5వేలు, పువ్వాడి నరసింగరావు రూ.5వేలు, మాదాల మాల్యాద్రి రూ.5వేలు, మాదాల నరసింగరావు రూ.5 వేలు, గనిపినేని వెంకటరావు రూ.5వేల రూపాయలను శుక్రవారం ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందించారు. మొత్తంగా రూ.93,396 విరాళాలను దాతలు అందజేయడం జరిగింది. దాతలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య పాల్గొన్నారు.

## విజయవంతంగా 50వేలకు పైగా కిమ్స్‌లో గుండె శస్త్ర చికిత్సలు



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాత వార్త-వైద్యం** నగరంలోని కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఇప్పటి వరకు 50080 గుండె శస్త్ర చికిత్సలు చేసి రికార్డు నెలకొల్పామని ఆసుపత్రి సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ సీఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటు చేసి 24 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుండె విభాగం డాక్టర్లు, టెక్నిషియన్ల టీమ్‌తో కలిసి డాక్టర్ శ్రీనివాసరాజు మాట్లాడారు. ఒక జిల్లా సెంటర్లో ఇంత పెద్ద సంఖ్యలో గుండె శస్త్ర చికిత్సలు చేయడం, ప్రజలకు ఆరోగ్యాన్ని కల్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందులో 70శాతం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేసిన ఆపరేషన్లేనని తెలిపారు. అంతకముందుగా కూడా చిన్నారి హార్ట్ ఫౌండేషన్ పేరుతో కలెక్టర్ సహకారంతో 300 మందికి ఉచిత గుండె ఆపరేషన్లు చేసి రికార్డు నెలకొల్పామన్నారు. కార్డియాలజి విభాగంలో ఇప్పటి వరకు 4.42 లక్షల మంది ఓపీ రోగులు, ఐపీలో 54,900 మందికి వైద్య సేవలందించామన్నారు. సొంత జిల్లాపై మమకారంతో బొల్లినేని భాస్కర్ నాయుడు నెల్లూరులో తొలిసారిగా కిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాపించి చెన్నై లాంటి నగరాల్లో జరిగే వైద్యం ఇక్కడే అందించే ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వైద్యులను ఆసుపత్రి ఈడీ గిరినాయుడు అభినందించారు. శాశ్వత ఓసీటీ యంత్రం ఏర్పాటు ఆసుపత్రి స్థాపించి 25 సంవత్సరంలోకి అడుగిడుతున్న వేళ గుండె రోగులకు రక్తనాళాల్లోనికి చిన్న మారాను పంపి చికిత్సను సులభతరం చేసే అత్యాధునిక ఓసీటీ యంత్రాన్ని నెల్లూరులో తొలిసారిగా తమ ఆసుపత్రి అందుబాటులోకి తెచ్చిందని డాక్టర్ శ్రీనివాసరాజు తెలిపారు. ఈ పరికరంతో గుండె శస్త్ర చికిత్సలు చేయాల్సిన వారికి సులభతర వైద్యం అందుతుందన్నారు. పలువురికి ఆపరేషన్లు చేయకుండా వైద్యం అందుతుందన్నారు. ఈ యంత్రం రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరులోని మొదటి సారి ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన వారు వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుండె డాక్టర్లు సాహెబ్బిరా, లోకేష్, ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ నాగరాజారావు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : కోవూరు తాలూకా కార్యాలయ ప్రాం గణంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డ సహకారంతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సేవలను కోవూరు మం డలంలోని అన్ని ప్రాంతాలకు సంబం ధించిన 30 సంవత్సరాలు దాటిన మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొ న్నారు. ఈ మేరకు శుక్రవారం తాలూకా కార్యాలయ పరిధిలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలు బయట ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకోవాలంటే వేలాది రూపాయలు ఖర్చు అవుతుందని, అటువంటి టెస్టులను కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకారంతో ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఇటువంటి మంచి అవకా శాన్ని కోవూరు ప్రజానీకం పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. శని, ఆది వారాలు ఈ స్క్రీనింగ్ టెస్టులకు సెలవు అని, సోమవారం నుంచి ఈ స్క్రీనింగ్ టెస్టులు ఉంటాయని, ఈ విషయాన్ని మండల ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బాల రవి, ఎం. సుధాకర్, నాటకరాణి వెంకట్, తదితరులు ఉన్నారు.

## నిరుపయోగంగా చేతి పంపు

ఉదయగిరి,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉదయగిరిలోని తాసిల్దార్ కార్యాలయ పరిధిలో ఉన్న చేతి పంపు మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారింది.సబ్ రిజిస్టర్ ఆఫీసు ట్రెజరరీ తాసిల్దారు కార్యాలయమునకు వచ్చే ప్రజలు ఉపయోగించుకోవటానికి వీలు లేకుండా నిరుపయోగ స్థితిలో ఉన్న చేతిపంపును ఉదయగిరి పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని స్థానికులు ఆరోపిస్తున్నారు.శిథిలావస్థ స్థితికి చేరుకున్న చేతిపంపు బాగు చేయమని పలు మార్లు పంచాయతీ కార్యాలయానికి విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు.వర్షం కురిస్తే చెరువును తలపించే తాసిల్ధార్ కార్యాలయం నిరుపయోగంగా ఉన్న చేతి పంపు కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మరుగుదొడ్లు లాంటివి కనీస అవసరాలు లేకుండా ఉండి కార్యాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజా నాయకులు గాని ప్రజా ప్రతినిధులు గాని



పట్టించుకోకపోవడం ప్రజల ప్రాథమిక హక్కును హరించినట్లేనని కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు.మూడు ప్రభుత్వ కార్యాలయాలు కలిగి కనీస అవసరాలు లేని ఏకైక ప్రభుత్వ ప్రాంగణం ఇదొక్కటేమో అనే విధంగా సంవత్సరాల తరబడి ఇక్కడ పరిస్థితులు అధికారులకు తెలిసిన చర్యలు లేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని ప్రజలు అంటున్నారు.అనధికార వాహనాల పార్కింగ్‌తో అధికారులకే ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్న సంబంధిత అధికారులు చర్యలు శూన్యం.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కలుగజేసుకొని క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.